జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కావలెను
ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.
కావలసిన ప్రాంతాలు :
కరీంనగర్ జిల్లా : తిమ్మాపూర్, గన్నేరువరం, వీణవంక, హుజురాబాద్ రూరల్
రాజన్న సిరిసిల్ల జిల్లా : వేములవాడ టౌన్, రుద్రంగి, చందుర్తి, ఇల్లంతకుంట
పెద్దపల్లి జిల్లా : జూలపల్లి, ఎలిగేడు, 8 ఇన్క్లైన్ కాలని, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, మంథని రూరల్
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, రాయికల్, మేడిపెల్లి, కథలాపూర్, ఇబ్రహీంపట్నం, ధర్మపురి, పెగడపల్లి, బుగ్గారం, సారంగాపూర్, వెల్గటూర్.
ప్రజాజ్యోతి
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
సోమవారం 10-11-2025 పేజీలు : 11



# ప్రజా ఆస్తులను కాపడటం బాధ్యతగా భావించాలి

**-మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి**

జగిత్యాల టౌన్, నవంబర్ 09,ప్రజా జ్యోతిః జగిత్యాల పట్టణం స్థానిక ఇందిరాభవన్లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి మీడియా సమావేశం మాట్లాడుతూ ప్రజా ఆస్తులను కాపడటం బాధ్యతగా భావించాలి.నా ప్రజా జీవితంలో నా బాధ్యత నిర్వాహణలో భవిష్యత్‌కు ఉపయోగపడేలా ఎస్సారెస్పీ ధరూర్ క్యాంపు ఆస్తులను పరిరక్షించాను. దేవాదాయ ఆస్తులను సైతం కాపాడాను. మున్సిపల్ ఆస్తులను ప్రభుత్వ ఆస్తులను భావించి కాపడటం బాధ్యతగా భావిస్తున్నా.1952 లో జగిత్యాల పట్టణంలో పెట్రోలు, డిజిల్, కిరోసిన్ కోసం ఔట్‌లెట్ ఏర్పాటు కోసం 20 గుంటల స్థలం వివాదంపై కిబాలపై జరిగిందని డ్యాక్యుమెంట్ తెరపైకి వచ్చింది.దీనిపై అనేక అనుమానాలు కూడా ఉన్నాయి. దారం వీర మల్లయ్య కు స్థలం వినియోగం కోసం ఇచ్చారు.1964 స్థల వివాదం తలెత్తింది.అప్పుడు వారు ఓనర్‌షిప్ దాఖలు చేయలేదు.1975 వరకు కిబాల పత్రం తెరమీదకు రాలేదు ఆ తర్వాత జిరాక్స్ పత్రం తెచ్చారు. కిబాల ద్వారా జరిగిందని డ్యాక్యుమెంట్ తెరకెక్కించారు. దీనిపై అనేక అనుమానాలు ఉన్నాయి.దార వీరమల్లయ్య ఉన్నాన్ని రోజులు కిబాల ఎందుకు తెరమీదకు రాలేదు. ఆయన చనిపోయిన తర్వాత మాత్రమే కిబాల పత్రం వచ్చిందంటే అనుమానాలకు తావిస్తుంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా యాజమాన్య హక్కులపై ఏ కోర్టులోనూ ప్రయత్నం చేయలేదు.

మిగతా 6లో...



# అసెస్‌మెంట్ కోసం అగచాట్లు..

**కరీంనగర్ నవంబరు 9:** ఇటీవల వరకు ఇల్లు లేకుండానే ఖాళీ స్థలాలకు, రేకుల షెడ్లకు అధికారులు ఇంటి నంబర్లు ఇచ్చారు. ఫిర్యాదులు రావడంతో అలాంటి ఇంటి నంబర్లను తొలగించారు. ఇల్లు లేదా రేకుల షెడ్డు అయినా కిచెన్, మరుగుదొడ్ల, బోరుబావి, బావి వంటివి ఉంటేనే ఇంటి నంబర్లను కేటాయిస్తున్నారు. కొందరు నివాస గృహంగా పేర్కొని ఇంటి నంబర్లు తీసుకొని వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నారు. కమర్షియల్ హౌస్ ట్యాక్సు చెల్లించకుండా సాధారణ పన్నులే చెల్లిస్తున్నారు. వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న ఇళ్లకు విద్యుత్ మీటర్లను కమర్షియల్ కేటగిరిలో తీసుకొని బిల్లులు చెల్లిస్తున్నారే కానీ నగరపాలక సంస్థకు మాత్రం నివాస గృహంగా ఆస్తిపన్ను చెల్లిస్తున్నారు. వీటితో నగరపాలక సంస్థ ఆదాయానికి గండి పడుతోంది. ఆస్తిపన్ను ఆదాయంలో జరుగుతున్న లోపాలను సరిదిద్దేందుకు కమర్షియల్ విద్యుత్ మీటర్ల ఆధారంగా ఇళ్లను పరిశీలించి కమర్షియల్ హౌస్‌గా ఆస్తిపన్నును నిర్ధారించి వసూలు చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. రీఅసెస్‌మెంట్ ప్రక్రియను చేపట్టి కమర్షియల్‌గా వినియోగించే ఇళ్లు, భవనాలకు కమర్షియల్ కేటగిరిలో ఆస్తిపన్నులను వసూలు చేస్తున్నారు. దీంతో ఆస్తిపన్నులు భారీగా పెరిగాయని ఇంటి యజమానులు గగ్గోలు పెడుతున్నారు. దీనిని ఆసరాగా చేసుకొని కొంత మంది మున్సిపల్‌లోని రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు ఆస్తిపన్నులను తగ్గించేందుకు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డబ్బులు ఇవ్వని వారికి పన్నులను తగ్గించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.

# భక్తులతో కిక్కిరిన రాజన్న, భీమన్న ఆలయాలు



**వేములవాడ, నవంబర్ 09, (ప్రజా జ్యోతి:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో పాటు భీమేశ్వరాలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు శ్రీరాజరాజేశ్వర స్వామివారిని, భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.

మిగతా 4లో...

# చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ



**మానకొండూర్ నవంబర్ 9 (ప్రజా జ్యోతి):** రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26 న తలపెట్టిన హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జాతీయ మాల మహానాడు మానకొండూర్ మండల అధ్యక్షుడు బొల్లం వెంకటస్వామి అన్నారు. ఇందుకు సంబంధించి మాల మహానాడు ఆధ్వర్యంలో మానకొండూరు మండల కేంద్రంలో ఆదివారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల హక్కుల పరిరక్షణ కోసం ఈనెల 26న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టబోయే ధర్నా కార్యక్రమానికి మాలలంతా అధిక సంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మాల సంఘం అధ్యక్షులు వేల్పుల రాములు, మాల సంఘం సభ్యులు ఉండింటి శంకరయ్య, వేల్పుల రవి, ఇస్కుల్ల అంజయ్య, గంజి శ్రీనివాస్, ఉండింటి మల్లేశం, మాశం కిషన్, మాల సంఘం యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బోర్ మోటార్ ప్రారంభోత్సవం

**తంగళ్ళపల్లి నవంబర్ 9:(ప్రజా జ్యోతి):** నియోజకవర్గ అభివృద్ధి నిమిత్తం సిరిసిల్ల నియోజకవర్గానికి ప్రభుత్వం స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా రూ.10 కోట్ల నిధులు కేటాయించింది. ఆ నిధులలో భాగంగా తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో నీ వాటర్ ప్లాంట్‌కు రూ.2 లక్షలు మంజూరు చేయగా, ఆ నిధులతో గ్రామంలో బోర్ వేసి మోటార్ ను ప్రారంభించారు. ఈ నిధులను మంజూరు చేయడంలో సహకరించిన ఇంచార్జి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి, సిరిసిల్ల నియోజకవర్గ ఇంఛార్జ్ కెకె మహేందర్ రెడ్డి కి, తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ కి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ కమిటీ సభ్యులు పబ్బా ముత్తయ్య, నల్లగొండ లక్ష్మి రాజం, గడ్డం అజయ్, తక్కల్ల ప్రశాంత్, నందగిరి ఆంజనేయులు, మైలారపు రఘు, బుర్ర వినయ్, అట్లెల చందు, తక్కల్ల ఆంజనేయులు, నాగరాజు, కిట్టు, నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ర్యాగింగ్ కాదు..సరదా సన్నివేశం మాత్రమే



**కొడిమ్యాల, నవంబర్ 09,(ప్రజాజ్యోతి):** మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ర్యాగింగ్ వివాదానికి చెక్ పెట్టారు.ప్రాథమిక విచారణలో బాగంగా విద్యార్థుల నుండి సేకరించిన విషయాలను వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మీడియాకు అందజేశారు.పెళ్లి సన్నివేశం సీనియర్,జూనియర్ల మధ్య జరిగిన ఒక సరదా కార్యకలాపంగా జరిగిన సన్నివేశమని,సీనియర్ల నుండి ఎలాంటి ఒత్తిడి లేకుండా జూనియర్లు పాల్గొన్నారని తెలిపారు.పూర్తి విషయాలు మీడియా సమావేశంలో వెల్లడిస్తామని పేర్కొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి జన్మదినవేడుకలు



**తిమ్మాపూర్ నవంబర్ 9( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం లో కేడిఆర్ యువసేన ఆధ్వర్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజాప్రతినిధులు , పొన్నాల సంపత్,ఎడ్ల అంజిరెడ్డి, మాశెట్టి శివ,ఎండీ అక్బర్, జక్కని రవీందర్,గూడ తిరుపతి,కౌశిక్ రావు,ఎడ్ల వెంకట్ రెడ్డి అజయ్,సాయి,అరవింద్‌రెడ్డి,బోయినిసంపత్,రాజేందర్,శేరిఫ్,అఖిల్, కొండ్ర రాజు, ఆడిచర్ల సత్యం, మడుపు శ్రీనివాస్ రెడ్డి,ఆసంపల్లి అశోక్,కట్ట బ్రహ్మం,కన్నం నర్సయ్య, కట్ట భూమయ్య,విజేందర్‌రెడ్డి,గంగారాజం,అరవింద్,జావిద్,యమాతి రుపతి,ప్రదీప్,వినోద్,కృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

# కొండగట్టు జేఎన్టీయూ లో ర్యాగ్గింగ్ పై విచారణ జరిపించాలి

**- బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి- యాంటీ ర్యాగ్గింగ్ కమిటీ ని పటిష్టపరచాలి**

**- సెక్యూరిటీ చీఫ్ ను ఉద్యోగం నుంచి తొలగించాలి- అడ్మినిస్ట్రేషన్ విఫలం వల్లే ఇలాంటి సంఘటనలు**

**- బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, యువ న్యాయవాది జక్కనపల్లి గణేష్**



**కరీంనగర్ :** నాచుపల్లి శివారులో గల కొండగట్టు జేఎన్టీయూ క్యాంపస్ లో సీనియర్ విద్యార్థులు, బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులను ర్యాగింగ్ చేసిన ఘటనపై యూనివర్సిటీ, పోలీస్ అధికారులతో విచారణ జరిపించాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు, యువ న్యాయవాది జక్కనపల్లి గణేష్ డిమాండ్ చేశారు. ఇద్దరు జూనియర్ విద్యార్థుల చేత పెళ్లి చేస్తున్నట్లు తంతు జరిపించి, చున్నీలు వేసుకుని డ్యాన్స్ చేసి, ఈ తంగాన్ని వీడియో చిత్రీకరించి, సీనియర్ విద్యార్థులు పోస్ట్ చేసి వైరల్ చేశారన్నారు. ఈ వికృత సంఘటన వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ సంఘటన జరిగి నాలుగు రోజులు గడిచి, ఆ వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నప్పటికీ అధికారుల చర్యలు తీసుకోకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. క్యాంపస్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఇటీవల కాలంలో విద్యార్థులతో దురుసుగా ప్రవర్తించాడని విద్యార్థుల ఆందోళన కూడా చేశారన్నారు. క్యాంపస్ అడ్మినిస్ట్రేషన్ విఫలం కావడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. వెంటనే యాంటీ ర్యాగ్గింగ్ కమిటీ ని ఏర్పాటుచేసి, ర్యాగ్గింగ్ ని పూర్తిగా నిరోధించాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు.

# "సత్యనారాయణ స్వామి వ్రతములు" కార్యక్రమానికి సేవాదళ్

**చొప్పదండి, నవంబర్ 9 (ప్రజా జ్యోతి):** కరీంనగర్ లో నలుమాచు రాధాబిమనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన "సామూహిక శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతములు" కార్యక్రమానికి చొప్పదండి జ్ఞాన సరస్వతి సేవాదళ్ నుండి 15 మంది సభ్యులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సేవాదళ్ ప్రధాన సభ్యురాలు దండే రమాదేవి మాట్లాడుతూ ఏడు సంవత్సరాలుగా నిర్వాహకులు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమానికి తాము హాజరు కావడం సంతోషంగా ఉందని అన్నారు. ఇటీవల సేవాదళ్ సభ్యులు తిరుమలలో శ్రీవారికి సేవలు అందించారని, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎక్కడి నుంచి ఆహ్వానాలు అందిన తాము హాజరై సేవలు అందిస్తున్నామని చెప్పారు.



# ఎల్. ఎల్. బి. లో ఉత్తీర్ణుడైన. పుల్లూరి రమేష్ కు. గణ సత్కారం

**ఎంపీటీసీల ఫోరం. మాజీ మండల అధ్యక్షుడు. పోచల సదానందం గౌడ్**

**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 8(ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. మీర్జంపేట్. గ్రామానికి చెందిన. పుల్లూరి రమేష్. ఎల్ ఎల్ బి లో ఉత్తీర్ణుడైనాడు. ఈయనను. ఎంపీటీసీల ఫోరం.మాజీ మండల అధ్యక్షుడు .పోచల సదానందం గౌడ్ తో పాటు పలువురు. ఆదివారం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో. శాల్వలతో ఘనంగా సత్కరించారు. ఆయన విద్య. అభ్యసిం చితీరును. పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాల్వల వెంకటరెడ్డి. చెక్కర్ల తిరుపతి. మల్లేష్ పుల్లూరి రాజు. పుల్లూరి సదయ్య. పుల్లూరి సమ్మయ్య. సిరికొండ కొమురయ్య. పుల్లూరి రాజయ్య. పుల్లూరి కనకరాజు. సిరికొండ సతీష్. పుల్లూరి ప్రవీణ్. కోడిదల రాజు. తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థ ఎన్నికలలో నాలుగు స్తంభాలాట
# తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ లో యువతకు ప్రాధాన్యత



**కరీంనగర్ టౌన్ నవంబర్ 9( ప్రజాజ్యోతి)ః** తెలంగాణ ప్రజారాజ్యం పార్టీలో యువతకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ అన్నారు ఆదివారం కరీంనగర్ లో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ జిల్లాలో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ లో చేరడానికి చాలా మంది ఆసక్తి చూపెడుతున్నారు అన్నారు. రాజకీయ నాయకులుగా మంచి నాయకత్వం గల నాయకులను తయారు చేయడం జరుగుతుంది . అత్యధికంగా యువత కలిగిన మన రాష్ట్రములో చాలామంది యువకులు విద్యకు తగిన ఉద్యోగం లేకుండా సరైన ఉపాధి లేకుండా నష్టపోతున్నారు. ఇలా జరగకుండా ఉండాలి అంటే యువత రాజకీయరంగ ప్రవేశం చేయాలి. తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ పక్క లోకల్ అన్నారు. లోకల్ యువతకు చైతన్యవంతం చేయడమే తమ లక్ష్యం అన్నారు. యువత తలుచుకుంటే ఏదైనా చేయవచ్చు . కాబట్టి ఇప్పుడు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు అవకాశం ఇవ్వాలి . కాబట్టి ఈ యొక్క మార్పు పల్లెల్లో నుంచి పట్టణం వరకు చేరాలి గల్లి నుండి ఢిల్లీ వరకు చేరాలి .రాష్ట్ర నాయకులు రిటైర్డ్ ఐఏఎస్ కూనప రెడ్డి హరిప్రసాద్ ఆఫీసర్ రాష్ట్ర మహిళా నాయకులు విజయ రెడ్డి, ఉదయ సింగ్ కనమండ్ల నోవా పాల్గొన్నారు.




## బేస్ వర్క్ షాప్ ను ప్రారంభించిన సింగరేణి సి అండ్ ఎండి

**గోదావరిఖని , నవంబర్ 9(ప్రజా జ్యోతి) :** జిడికే ఓసి-5లో సింగరేణి యాజమాన్యం నూతనంగా బేస్ వర్క్ షాప్ ను నిర్మించింది.ఆదివారం సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం హాజరై ఈ బేస్ వర్క్ షాప్ నుప్రారంభించారు.ఈసందర్భంగా ఓసి5ని సందర్శించారు.ఆర్జీ1 జియంలలిత్ కుమార్ చైర్మన్ కు స్వాగతం పలికారు.శాలువాతో సత్కరించారు.పూల బోకే అందజేశారు.అనంతరం చైర్మన్ ఓసి-5 వ్యూ పాయింట్ వద్ద క్వారీ ఆపరేషన్ లపై అధికారులతో ఓసి5 ప్రాజెక్ట్ ఆఫీసర్,మేనేజర్ లతో ఉత్పత్తి,ఉత్పాదకత,ఓబి రిమూవల్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిడికే ఓసీ 5 ఎక్టర్నల్ డంప్ పై 120 మీటర్ల ఎత్తులో యాజమాన్యం పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేపట్టిన మొక్కలను పరిశీలించి మరి కొన్ని మొక్కలు నాటారు.రామగుండం-1 ఏరియాలోని కార్మిక కాలనీలు,క్వార్టర్ల స్థితిగతులను ప్రత్యక్షంగా పరిశీలించారు.అక్కడి ఉద్యోగులతో క్వార్టర్లలో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలనిస్థానికయాజమాన్యానికి,సివిల్విభాగంఉన్నతాధికారుల కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సింగరేణి సామాజిక బాధ్యత నిధులతో కొనసాగుతున్న అభివృద్ధి,సుందరీకరణ పనులను



ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఇ అండ్ ఎం తిరుమల్ రావు,ఆర్జీ1 జియం లలిత్ కుమార్,ఆర్జీ2 జియం బండి వెంకటయ్య,శ్రీరాంపూర్ జియం శ్రీనివాస్,సివిల్ జయం వెంకటేశ్వర్లు,ఏరియా ఇంజనీర్ రాంమోహన్ రావు,యస్ఓటు జియం చంద్రశేఖర్,ఓసి-5 ప్రాజెక్ట్ ఆఫేసర్ రమేష్,డిజియం పారేస్ట్ కర్ణ,డిజియం సివిల్ వర ప్రసాద్,ఓసి-5 ప్రాజెక్ట్ ఇంజనీర్ పి.రమేష్,మేనేజర్ రమేష్, సీఎం ఓ ఏ ప్రతినిధి పొనుగోటి శ్రీనివాస్,ఓసి-5 ఓబీ కాంట్రాక్టర్ నిఖిల్ పాల్గొన్నారు.

## కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పాల క్యాన్ల పంపిణీ

**శంకరపట్నం, నవంబర్ 9( ప్రజాజ్యోతి)ః** కరీంనగర్ డైరీ చైర్మన్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలోశంకరపట్నం మండలం గద్దపాక గ్రామం డెయిరీ సభ్యులకు పాలక్యాండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ గద్దపాకలో మహిళల ఆధ్వర్యంలో పాలకేంద్రం నిర్వహించడం అభినందనీయమన్నారు. గతంలో మూలపడ్డ పాల కేంద్రాన్ని మళ్లీ తెరిచి మహిళల ఆధ్వర్యంలో పాల సేకరణ చేస్తూ కేంద్రాన్ని సక్రమంగా నిర్వహిస్తున్న అధ్యక్షులు, పాలకవర్గాన్ని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ




కార్యక్రమంలో పాలకేంద్రం అధ్యక్షురాలు జక్కుల పద్మ, నిర్వాహకులు పలకల శ్యాంసుందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భోగంపాడు రోడ్డు కు ఇరువైపుల తుప్పలను తొలగించండి

**ఇల్లందకుంట,నవంబర్09 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం భోగంపాడు వెళ్లే రోడ్డుకు ఇరు పక్కల దట్టమైన తుప్పలు, ముళ్ల పొదలు పెరిగిపోయాయి. దింతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. సిరిసేడు నుంచి భోగంపాడు వెళ్లే 1.5 కి.మీ దూరంలో రెండు చెరువు కట్టలపై వెళ్ళాలి.



వాహనాలు ఎదురెదురుగా వస్తే పక్కకి జరిగే పరిస్థితి లేదు. అధికారులు ఉపాధి హామీ పని కింద కేటాయించి సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## అండర్స్17 బాలుర కబడ్డీ పోటీలు
### యువశక్తి యూత్ ఆధ్వర్యంలో అవార్డులు అందజేత



**ధర్మారం,నవంబర్ 9(ప్రజా జ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో యువ శక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలుర కబడ్డీ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు యువశక్తి యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు రేషవేణి మహేష్ బహుమతులు ప్రధానం చేశారు.యువశక్తి యూత్ ప్రధాన కార్యదర్శి ముప్పిడి ఆదర్శ్ మాట్లాడుతూ బాలురు క్రీడా పోటీలలో చురుకుగా పాల్గొనాలని కోరారు.క్రీడలలో పాల్గొంటే శారీరకంగా మానసికంగా,దృఢంగా ఉంటామని తెలిపారు. క్రీడలతో నాయకత్వపు లక్షణాలు వస్తాయని అన్నారు. బాలురు మొబైల్స్ వాడకుండా క్రీడల పై శ్రద్ధ చూపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవార్డులు అందుకున్న వాసవి క్లబ్ ధర్మారం




**ధర్మారం నవంబర్9(ప్రజా జ్యోతి న్యూస్):** మంథని పట్టణంలో ఆదివారం రోజున వి107- 2025 సంవత్సరం డిస్కాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఆఫ్ ధర్మారం,వాసవి క్లబ్ గవర్నర్ ఇల్లందుల కిషోర్ కుమార్ చేతుల మీదుగా ధర్మారం వాసవి క్లబ్ కు బెస్ట్ అధ్యక్షులు,బెస్ట్ కార్యదర్శి,బెస్ట్ కోశాధికారిగా గుర్తింపు పొందారు.వారికి మదర్ ఇండియా అవార్డులు ప్రధానం చేసి,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు మల్యాల శ్రీనివాస్, కార్యదర్శి గడ్డం శ్రీనివాస్,కోశాధికారి గుంత సతీష్,క్లబ్ జిల్లా సహాయ కార్యదర్శి కొల్లూరీ కిషోర్,మాజీ జోన్ చైర్మన్ ఎలగందుల అశోక్,మాజీ అధ్యక్షులు బీరెల్లి రామ్మోహన్,సభ్యులు కొమరవెల్లి నాగరాజు, కుంకుమల్ల సుమిత్, బీరెల్లి హేమాద్రి,సామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి శివాలయం లో
## లక్ష గౌరమ్మల కుంకుమార్చన

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 10( ప్రజా జ్యోతి )ః** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి ఉమామహేశ్వర శివాలయంలో లక్ష గౌరమ్మ కుంకుమార్చన కార్యక్రమాన్ని ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు నిర్వహించారు .లక్ష గౌరమ్మల పూజతో పాటు కుంకుమ పూజలు నిర్వహించి అనంతరం హెూమం నిర్వహించిన అనంతరం శివకళ్యాణోత్సవం జరిపారు. రాచర్ల విద్యాసాగర్ శర్మ ,ధర్మకర్త కూర తిరుపతి గుప్తా అంజలీ అమ్మ నిర్వహించారు. లక్ష 40 వేల గౌరమ్మలచే 140 మందవి విధ గ్రామాల నుంచి మహిళా మణులు తరలివచ్చారు .అనంతరం భోజన కార్యక్రమాలు నిర్వహించారు.



# రంగవల్లి విజ్ఞాన కేంద్రంలో స్మారకోపాన్యాసాలు




**వేములవాడ, నవంబర్ 09, (ప్రజాజ్యోతి):**
రంగవల్లి విజ్ఞాన కేంద్రం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నవంబర్ 11న సంక్షోభ కాలం సామాజిక మార్పు, ప్రజా గ్రంథాలయ ఆవశ్యకత అనే అంశాలపై రంగవల్లి స్మారకోపాన్యాసాలు ఏర్పాటు చేయడం జరిగిందని రంగవల్లి విజ్ఞాన కేంద్రం సభ్యులు రాజేశ్వరి, చెన్నమనేని పురుషోత్తం రావు, పోకల సాయికుమార్, ప్రజా సంఘాల నాయకులు లక్ష్మి,లత, అంజగౌడ్, నందం, దేవయ్య తెలిపారు. ఆదివారం రోజున వేములవాడలోని రంగవల్లి విజ్ఞాన కేంద్రంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షోభకాలం సామాజిక మార్పు", ప్రజా గ్రంథాలయాల ఆవశ్యకత" అనే అంశాలపై రంగవల్లి స్మారకోపాన్యాసాలు ఉంటాయని, అందరూ హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. రంగవల్లి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి అందరిని ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగాఅరుణోదయ సాంస్కృతిక సమైక్య గౌరవాధ్యక్షురాలు, ఆర్.వి.కే అధ్యక్షురాలువిమలక్క, రచయిత్రి, సామాజిక ఉద్యమకారిణి ప్రొ. కొల్లాపురం విమల ప్రముఖ కవి జూకంటి జగన్నాథం, మరి కొంతమంది వక్తలు హాజరు కాబోతున్నారని తెలిపారు. కామ్రేడ్ రంగవల్లి భారత విప్లవోద్యమం అందించిన వీరనారీమణుల్లో ఒకరు, ఉన్నత విద్యావంతురాలిగా, మార్క్సిస్టు విజ్ఞాన వేత్తగా, స్త్రీ విముక్తి కార్యకర్తగా, ప్రజా విముక్తి సేనానిగా, జనశక్తి నాయకురాలిగా అన్నింటికీ మించి గొప్ప మానవతావాదిగా తన పాతికేళ్ల విప్లవ జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిందన్నారు. ఆమె 1999 నవంబర్ 11న ఎన్కౌంటర్ లో మరణించి మనకు భౌతికంగా దూరమై 26 ఏళ్ళు అవుతున్నా ఆమె విప్లవ ఔన్నత్యానికి, ఆమె త్యాగనిరతి తోడయింది అని అన్నారు. 1975 అత్యవసర పరిస్థితి కాలంలో దేశ అంతరంగిక భద్రత పేరిట పౌర హక్కులను రాజ్యాంగ సవరణ ద్వారా తాత్కాలికంగా సస్పెండ్ చేస్తే, నేడు ఎలాంటి ఎమర్జెన్సీలు లేకుండానే జీవించే హక్కుతో సహా రాజ్యాంగపు ప్రాథమిక హక్కులు ప్రమాదంలో పడుతున్నాయి అని, కుల వివక్ష నానాటికి వెర్రితలలు వేసి పరువు హత్యలుగా దిగజారుతుందని అన్నారు. వేములవాడ నంది కమాన్ ఏరియా, రంగవల్లి విజ్ఞాన కేంద్రంలో జరిగే ఈ సమావేశానికి కవులు, కళాకారులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.

## జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**చొప్పదండి, నవంబర్ 9 (ప్రజాజ్యోతి):**
చొప్పదండి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న 2008బి2010 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. పెద్దాపూర్ శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వద్ద గల లక్ష్మీ నరసింహ కళ్యాణ మండపంలో ఈ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులంతా గత జ్ఞాపకాలను నెమరు వేసుకొని రోజంతా ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు నెవూరి ప్రేమ్ సాగర్, కామర్స్ అధ్యాపకులు కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తులతో కిక్కిరిన రాజన్న, భీమన్న ఆలయాలు







**వేములవాడ, నవంబర్ 09, (ప్రజా జ్యోతి:**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో పాటు భీమేశ్వరాలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు శ్రీరాజరాజేశ్వర స్వామివారిని, భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. భీమేశ్వరాలయంలో అభిషేకం, అన్న పూజ తదితర ఆర్జిత సేవలలో పాల్గొన్నారు. స్వామివారికిప్రీతిపాత్రమైన కోడెమొక్కును చెల్లించుకున్నారు. ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభమైన కారణంగా రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానంలో భక్తులను సాధారణ దర్శనాలకు మాత్రమే అనుమతిస్తున్నారు. అన్ని రకాల ఆర్జిత సేవలను భీ వేం శ్వ రా ల య ం ం లో నే కొనసాగిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈఓ రమాదేవి తగిన ఏర్పాట్లు చేపట్టారు.

# నూతన బస్టాండ్ ని వినియోగంలోకి తేరూ

**- ఎంపీటీసీ ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు మొల్మురి శ్రీనివాస్**



**రామగిరి, నవంబర్ 09 (ప్రజాజ్యోతి) :**
సెంటినరీ కాలనీ లోనీ తెలంగాణ చౌరస్తాలో సింగరేణి నిధులతో నిర్మించిన నూతన బస్ స్టాండ్ ఇప్పటికీ ప్రజల వినియోగానికి అందుబాటులోకి రాకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. నిర్మాణం పూర్తి అయినప్పటికీ బస్ స్టాండ్ను వాహనాల పార్కింగ్, వ్యాపార ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగిస్తున్నారని బీజేపీ నాయకులు, ఎంపీటీసీ ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు మొల్మురి శ్రీనివాస్ ఆరోపించారు. పాత బస్ స్టాండ్ ప్రాంతంలో ఉన్న టాయిలెట్లను కూల్చివేయడంతో ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు తీవ్రమైన అసౌకర్యానికి గురవుతున్నారని ఆయన తెలిపారు. ప్రజల సౌకర్యం పేరిట నిర్మించిన వసతులు ప్రజలకు అందుబాటులో లేకపోవడం సింగరేణి ప్రతిష్టకు కూడా నష్టం కలిగించే విషయమని పేర్కొన్నారు. అదేవిధంగా ఇదే ప్రాంతాల్లో గతంలో నిర్మించిన టాయిలెట్స్ మంథని పెద్దపల్లి రహదారి విస్తరణలో కూల్చివేతకు గురికాగా, కనీసం నాలుగు శు భ్రమైన టాయిలెట్లను ఏర్పాటు చేస్తూ ,బస్ స్టాండ్ను తక్షణమే ప్రజల వినియోగానికి తేవాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అదేవిధంగా మంథని డిపో పరిధిలోని అన్ని బస్సులు కొత్త బస్ స్టాండ్ వద్దే ఆగేలా ఆర్టీసీ అధికారులతో సమన్వయం చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల కోసం ఖర్చు చేసిన నిధులు ప్రజలకే ఉపయోగపడేలా చూడడం అధికారుల బాధ్యత అని శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# జాతీయ కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ



**మంథని, నవంబర్ 09 (ప్రజాజ్యోతి):**
జాతీయ కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ కనబరిచి బంగారు, వెండి పథకాలు సాధించారు. మూడు రోజులపాటు కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం లో జాతీయ కరాటే పోటీలు నిర్వహించగా మంథని చదివిన విద్యార్థిని విద్యార్థు లు పాల్గొన్నారు. ఈ పోటీల్లో కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో జపాన్ షిటోరియు షికోకాయ్ కరాటే ఇంటర్నేషనల్ అకాడమీ కి చెందిన మంథని విద్యార్థినీ విద్యార్థులు12 సంవత్సరంలోపు, 12 సంవత్సరాల పై బడిన కటా, కుమితే విభాగాలలో అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు, వెండి పథకాలు సాధించారు. బంగారు పథకాలు సాధించిన విభాగంలో ఎండి తహసీన్ తైభ, మారేడుకొండ రిషి, మాచర్ల శివ, మారేడుకొండ నిహారిక, ఎలావేనా నిషిత్, వెండి పథకాలు సాధించిన విభాగంలోబొగ్గుల మనోజ్ఞ, జడగాల సహస్ర, జడగాల మనస్వి లు పథకాలు సాధించారు.పథకాలు సాధించిన వారిని షిటోరియు సికోకాయి, కియో ఇండియా అధ్యక్షుడు భరత్ శర్మ, తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ షిటోరియు షికోకాయి కరాటే రిప్రజెంటివ్ పాలకుర్తి పాపయ్య, తెలంగాణ కార్య నిర్వహణ అధ్యక్షుడు గుంటుపల్లి సమ్మయ్య, టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ఇప్ప శ్రీనివాస్, మల్యాల రామస్వామి, ఇన్స్ట్రక్టర్స్ నాగెల్లి రాకేష్, జడగల శివాని, కావేటి శివగణేష్, విష్ణు, హర్షవర్ధన్, మెట్టు హాసిని, గేయ శ్రీ రామ్, తేజ, శ్రీ రాములు అభినందించారు.

# దివ్యాంగులకు ఉపకరణాలు, సహాయ పరికరములు అందజేత

**ముస్తాబాద్ రైతువేదికల లో**

**ముస్తాబాద్ 09(ప్రజా జ్యోతి):**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని సోమవారం నాడు రైతు వేదికలో దివ్యాంగులకు ఉపకరణాలు, సహాయ పరికరములు ఉచిత పంపిణీ చేయుటకు అర్హులైన వారి ఎంపిక కొరకు క్యాంపులు నిర్వహిస్తున్నామనీ ఎంపీడీవో లచ్చాలు తెలిపారు, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాలతో అలింకో సంస్థ ద్వారా అర్హులైన దివ్యాంగుల వయోవృద్ధులుఉపకరణాలుసహాయకపరికరాలుఅందజేయబడత ాయని తెలిపారు. అర్హులైన వారు వైద్య ధ్రువీకరణ పత్రాలు వెంట తెచ్చుకొని హాజరుకావాలని తెలిపారు.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**జమ్మికుంట, నవంబర్09 ( ప్రజాజ్యోతి ):** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జమ్మికుంట గాంధీ చౌరస్తా లో హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు చెరుకు పైడయ్య, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్,రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి,జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం ఆదేశాల మేరకు ప్రథమ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజల హక్కుల పరిరక్షణ, పారదర్శక పాలన కోసం కమిటీ నిరంతరం కృషి చేసిందన్నారు. అవినీతి, లంచగొండితనం నిర్మూలించేందుకు పోరాడుతున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో అవగాహన శిబిరాలు ఏర్పాటు చేశామని అన్నారు.ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారం చూపే సదుద్దేశంతో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉమా శంకర్,హుజురాబాద్ మండల అధ్యక్షుడు పల్లె సతీష్, కార్యదర్శి



రేగళ్ల వినయ్ చందర్, జమ్మికుంట అధ్యక్షుడు నేదురు కుమారస్వామి,ఉపాధ్యక్షులు గోవింద సతీష్, ప్రధాన కార్యదర్శి అక్క పెల్లి నవీన్ కుమార్, దాట్ల దుర్గాప్రసాద్,ఎండి ముస్తఫా, ఇల్లందకుంట అధ్యక్షుడు ఏరుకొండ శ్రీనివాస్, వీణవంక అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య, పర్లపల్లి సురేష్, ఆవుల రమేష్, కరుణాకర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అనారోగ్యం తో బాధపడుతున్న ఇద్దరు దంపతులు

నాడు భార్యకు అనారోగ్యం నేడు భర్తకు అనారోగ్యం. ఎల్లారెడ్డిపేట మండలం దుమలా గ్రామానికి చెందిన లత (ఆశ కార్యకర్త )గడిచిన సంవత్సరము క్యాన్సర్ వ్యాధి బారిన పడింది.భర్తకు(రవి )బ్రెయిన్ ట్యూమర్ వ్యాధి తో బాధపడుతున్నాడు. సామాజిక మాధ్యమాలలో విషయం తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ సింగారం వారు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సహాయం పదివేల 10000 రూపాయలు అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో అధ్యక్షులు నాగరాజు, బాలనర్స్, రాజు వై, దేవయ్య, రాజు



వి,నవీన్, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివ భక్తుల నగర సంకీర్తనతో మార్మోగిన జమ్మికుంట

**జమ్మికుంట, నవంబర్09 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం నుంచి పట్టణ పురవీధులలో శివ కీర్తనలతో, భజన గీతాలతో నగర సంకీర్తన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. భవాని భజన మండలి సభ్యులు మాట్లాడుతూ..మహా రుద్రుడు స్వామి వారి ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించమని అన్నారు. అనంతరం పట్టణంలో నగర సంకీర్తన చేసినట్లు తెలిపారు. అన్నపూర్ణ సేవాసమితి భవానీ భజన మండలి శివ భక్తులు పాల్గొన్నారు.



# రాజన్న సన్నిధిలో ఘనంగా సామూహిక కార్తీక దీపోత్సవం



**వేములవాడ, నవంబర్ 09, (ప్రజా జ్యోతి):** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకునిసామూహిక కార్తీక దీపోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం సాయంత్రం 19వ రోజు భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఆలయ ఈవో ఎల్ రమాదేవి ఘనంగా ప్రారంభించారు. సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకులు, ఆలయ ఈఓ రమాదేవి మరియు ఉద్యోగుల చేతుల మీదుగా వాయనం, పసుపు కుంకుమ, అక్షింతలు గాజులు స్వామివారి ఫోటోను అందజేశారు.ఈ కార్యక్రమం లో ఈఓ రమాదేవి వెంట ఏఈఓ జయకుమారి పర్యవేక్షకులు పూజిత, శ్రీకాంత్ చారి, కూరగాయల శ్రీనివాస్ టి రాజేశ్వర్, గౌతమ్ ఉన్నారు.



# నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్

**జమ్మికుంట, నవంబర్09 ( ప్రజాజ్యోతి ):** ఓ ప్రయాణికుడు బస్సులో మర్చిపోయిన విలువైన బ్యాగు బాధితుడికి అందజేసి నిజాయితీ చాటుకున్నాడు హుజురాబాద్ డిపోకు చెందిన కండక్టర్ యాళ్ళ అశోక్ రెడ్డి.. జమ్మికుంట నుంచి సుల్తానాబాద్ రూట్లో వెళ్లే బస్సులో నరేష్ అనే ప్రయాణికుడు గమ్యస్థానం వద్ద బ్యాగు మర్చిపోయి దిగి వెళ్ళాడు. లాస్ట్ స్టేజ్ వద్ద గమనించిన కండక్టర్ బ్యాగుని భద్రపరిచాడు. టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కండక్టర్ తో మాట్లాడగా జమ్మికుంట లో బ్యాగ్ అందజేసి కండక్టర్ అశోక్ తన నిజాయితీ చాటుకున్నాడు.



# సైబర్ నేరాలపై అవగాహన

### కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి

**కోనరావుపేట: నవంబర్.09(ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదాలు సైబర్ సెక్యూరిటీ పై కోనరావుపేట మండల కేంద్రంలో ఆదివారం ఎస్ఐ కె ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుతం నమోదవుతున్న పలు కేసుల గురించి తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగడానికి గల కారణాలు వివరించారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, వాహనాలకి ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. రోడ్డు భద్రత నియమాలు పాటించడం ప్రతి పౌరుని బాధ్యత అని వీటిని అతిక్రమిస్తే తమ ప్రాణాలికే ముప్పు అని హెచ్చరించారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న సైబర్ మోసాల గురించి తెలిపారు. ఈ మధ్య బ్యాంకు అధికారులమని ఆరోగ్య శ్రీ అధికారులమని తెలిపి పలువురు సైబర్ మోసాలకు పాల్పడుతున్న తీరు వివరించారు. పర్సనల్ బ్యాంకు కాత వివరాలు ఓటిపి తదితర వివరాలు ఎవరితోను పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురయినట్లయితే వెంటనే 1930 నంబర్కు కాల్ చేయాలని లేదా %షఠఠ.ఎఎవతీఎతీఅవ.గ్రశజ.అఅ% వెబ్సైట్లో ఫిర్యాదు నమోదు చేయాలనీ, వీలైనంత తొందరగా పోలీస్ స్టేషన్ కు రావాలని తెలిపారు. అలాగే డయల్ 100 పోలీస్ ఎమర్జెన్సీ సర్వీస్ గురించి వివరించారు. ప్రజల విపత్కర సమయంలో డయల్100వినియోగించుకోవాలని, పోలీస్ వ్యవస్థ 24%7 ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. గ్రామం లో ఏవైనా శాంతి భద్రతల సమస్యలు ఉంటె నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఇందులో ఎవరి మధ్య వర్తిత్వం అవసరం లేదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.



# కొనరావుపేటలో మెగా వైద్య శిబిరం

**కొనరావుపేట: నవంబర్.09(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండల కేంద్రంలో ఆదివారం శిరీష మల్టీ స్పెషల్ హాస్పిటల్ సిరిసిల్ల వారి ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ శిరీష మాట్లాడుతూ. పిల్లలకు సీజన్ వ్యాధులు వస్తున్నాయని తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని జ్వరం వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు ఈ వైద్య శిబిరంలో సుమారు 60 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ డాక్టర్ రాకేష్ సిబ్బంది రోగులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రజా ఆస్తులను కాపడటం బాధ్యతగా భావించాలి

**-మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి**




**జగిత్యాల టౌన్, నవంబర్ 09,ప్రజా జ్యోతిః**
జగిత్యాల పట్టణం స్థానిక ఇందిరాభవన్లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి మీడియా సమావేశం మాట్లాడుతూ ప్రజా ఆస్తులను కాపడటం బాధ్యతగా భావించాలి.నా ప్రజా జీవితంలో నా బాధ్యత నిర్వాహణలో భవిష్యత్‌కు ఉపయోగపడేలా ఎస్సారెస్పీ ధరూర్ క్యాంపు ఆస్తులను పరిరక్షించాను. దేవాదాయ ఆస్తులను సైతం కాపాడాను. మున్సిపల్ ఆస్తులను ప్రభుత్వ ఆస్తులను భావించి కాపడటం బాధ్యతగా భావిస్తున్నా. 1952 లో జగిత్యాల పట్టణంలో పెట్రోలు, డిజిల్, కిరోసిన్ కోసం ఔట్‌లెట్ ఏర్పాటు కోసం 20 గుంటల స్థలం వివాదంపై కిబాలపై జరిగిందని డ్యాక్యుమెంట్ తెరపైకి వచ్చింది.దీనిపై అనేక అనుమానాలు కూడా ఉన్నాయి. దారం వీర మల్లయ్య కు స్థలం వినియోగం కోసం ఇచ్చారు.1964 స్థల వివాదం తలెత్తింది.అప్పుడు వారు ఓనర్‌షిప్ దాఖలు చేయలేదు.1975 వరకు కిబాల పత్రం తెరమీదకు రాలేదు ఆ తర్వాత జిరాక్స్ పత్రం తెచ్చారు. కిబాల ద్వారా జరిగిందని డ్యాక్యుమెంట్ తెరకెక్కించారు. దీనిపై అనేక అనుమానాలు ఉన్నాయి.దార వీరమల్లయ్య ఉన్నాన్ని రోజులు కిబాల ఎందుకు తెరమీదకు రాలేదు. ఆయన చనిపోయిన తర్వాత మాత్రమే కిబాల పత్రం వచ్చిందంటే అనుమానాలకు తావిస్తుంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా యాజమాన్య హక్కులపై ఏ కోర్టులోనూ ప్రయత్నం చేయలేదు. డివిజన్ బెంచ్ జడ్జిమెంట్‌లో చట్టపరంగా చర్యలు తీసుకునే వరకు కొనసాగించవచ్చని తీర్పుచెప్పారు. 1975 తర్వాత వారసులు కిబాల తెరమీదకు తెచ్చారు.ఎక్కడా కూడా ఓనర్ షిప్‌పై ప్రయత్నాలు చేయలేదు. జిరాక్స్‌పై అభిప్రాయం వ్యక్తం చేయటం సాధ్యం కాదని హైకోర్టు వెల్లడించింది. మంచాల కృష్ణ ఒరిజనల్ కిబాలను హైకోర్టుకు, డివిజన్ బెంచ్‌కు దాఖలు చేయలేదు.కోర్టులో కేసు గెలువాలంటే ఒరిజనల్ డ్యాక్యుమెంట్ దాఖలు చేయాలి. ఎందుకు చేయలేదు హైదరాబాద్ లాగా హైడ్రా ఉంటే ఇప్పటికే కూల్చేవారు వేములవాడలో కోర్టు ఇంజక్షన్ ఉన్నా కోట్టెశారు. కరీంనగర్‌లోనూ స్మితా సబర్వాల్ తొలగించాలి.యాజమాన్యపు హక్కులు లేని ఆస్తిని ఇతరులకు ఎలా అమ్ముతావు. అమాయకులకు యాజమాన్యపు హక్కు లేకుండానే కొంత ఆస్తిని అమ్మాడు.దారం వీరమల్లయ్యకు ఇవ్వబడింది.ఇది వారసత్వపు ఆస్తి కాదు.సీఎం రెవంత్‌రెడ్డి హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల ఆస్తులను చేజిక్కించికుంది.-రూ.100 కోట్ల ఆస్తిని చేజిక్కించుకోవాలి వీరమల్లయ్య ఉన్నన్ని రోజులు కిబాల తెరమీదికి రాలేదని వాస్తవం కాదా?1952లో ఇస్తే కిబాలలో 1958లో రాశారు.మున్సిపల్ అధికారులు కుమ్మక్కయ్యారు అందరిపై చర్యలు తీసుకోవాలి అండదండలు ఉన్నాయని బెదిరిస్తున్నాడు మంచాల కృష్ణ దగ్గరకు రాత్రి పూట పోలేదు ఆర్యావైశ్య సంఘం మద్దతు కోసం ఆయన వద్దకు వెళ్లాను.అందుకు ముందు ఆయన పై రెండు సార్లు ఫిర్యాదు చేశాను.జనరేటర్ ప్రమాదకరంగా ఉందని ఫిర్యాదు చేశాను.జీవన్‌రెడ్డి మంచాల కృష్ణ ఇంటికి వెళ్లాడని పేర్కొనటం విడ్డూరంగా ఉంది. ఎమ్మెల్యే వారి తాతలు కొనుక్కున్నారని సర్టిఫికెట్ ఎలా ఇస్తారు.మీరు డాక్యుమెంట్ చూశారా ఏ పర్పస్ కి ఇచ్చారు ఏంటి మీరు కలెక్టర్ విచారణ కమిటీ వేశారు విచారణ కమిటీ విచారణ చేస్తుంది.ఒక ఎమ్మెల్యే 70 సంవత్సరాల క్రితం వాళ్ల తాతలు ముత్తాతలు కొన్నారని చెప్పడం అనేది విచారణ కమిటీని ప్రభావితం చేస్తుందా చేయదా మీరు విజన కమిటీని ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇదేనా ఒక ఎమ్మెల్యే బాధ్యత మీరే సర్టిఫికెట్ ఇస్తే ఇంకేముంది.విచారణ కమిటీని ప్రభావితం చేయాలనే ఒక ఆలోచన తోని అనుకూలంగా మల్చుకునే ప్రయత్నం మున్సిపల్ అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారు?సత్యవంతునివి కిబాల ఒరిజనల్‌ను ఎందుకు సమర్పించలేదు ఎమ్మెల్యే ఇప్పటికైన వాస్తవాలు పరిశీలించాలి జడ్జిమెంట్ కాఫి, కిబాల కాపిని తెప్పించుకుని ఎమ్మెల్యే పరిశీలించాలి. ఇది 100% మున్సిపల్ రెజ్యుమ్ చేసుకోవాలి చేసుకుంటది అని అన్నారు.



# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో ప్రత్యేక పల్లకి సేవ

**-చవితి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ**






**జగిత్యాల టౌన్, నవంబర్ 09,** ప్రజాజ్యోతిః జగిత్యాల పట్టణవంలోని చింతకుంట చెరువు సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో 2025 నవంబర్ 9 ఆదివారం భానువాసరే కార్తీక మాసం శుక్ల పక్షం చవితి పర్వదినం పురస్కరించుకుని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవను జరుపుకున్నారు సూర్య భగవానుని విశిష్టతను ఆచార్యులు నరేష్ వివరిస్తూ ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూసాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు.ఈరోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము,ఆయుష్మానుభవం విజయం, ధనం,ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.ఈ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు యిట్టి కార్యక్రమములో ఫౌండర్ ,ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, భారతాల రాజసాగర్, వడ్ల గట్ట శంకర్, వడ్ల గట్ట గోపి,ఎల్ల మెల్లి సత్యనారాయణ,రాజేష్, సత్యనారాయణ, మహేందర్, మదన్, అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షులు వసీం**





**కోరుట్ల,నవంబర్ 09** ప్రజాజ్యోతిః జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షుడు వసీం ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో 68,69,70 బూత్ లలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావులతో కలిసి జిల్లా కాంగ్రెస్ మైనార్టీ ఉపాధ్యక్షుడు వసీం తదితర నాయకులు ఇంటింటికీ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనార్టీ ఉపాధ్యక్షుడు వసీం మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముస్తాక్ అహ్మద్ (మున్ను), ఆమేర్, రిహన్, అక్బర్, అబ్బు, ఖయ్యూం, కప్తాన్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో ఆంజనేయ స్వామి, జంట నాగేంద్ర స్వామి, విగ్రహాల పున: ప్రతిష్ట కార్యక్రమం



**జగిత్యాల టౌన్ , నవంబర్ 09,ప్రజాజ్యోతిః**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో ఆంజనేయ స్వామి, జంట నాగేంద్ర స్వామి, విగ్రహాల పున: ప్రతిష్ట కార్యక్రమంని 2025 నవంబర్09 ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివారం రోజున ఉదయం 7 గంటల 30 నిమిషాల నుంచి 2025 నవంబర్10 సోమవారం ఉదయం ఏడు గంటల 30 నిమిషాల వరకు జరిగే అఖండ హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభమైంది. ఉదయం స్థాపితా దేవతారాధన, వాస్తు పరియజ్ఞీకరణ, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మేడిపల్లి శ్రీనివాస్ శర్మ, అంజయ్య శర్మ, ప్రముఖ పౌరాణిక పండితులు బ్రహ్మశ్రీ సభాపతి తి గుల్ల విశు శర్మ, నంబి వాసుదేవాచార్య, భరత్ శర్మ,అజయ్ శర్మ, సృజన్ శర్మ, సూరజ్ శర్మ,విష్ణుశర్మ, మరియు అర్చక బృందం కార్యక్రమము నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు భోగ గంగాధర్ గాదాసు రాజేందర్, భోగ రాజకుమార్,కొక్కుల ప్రభాకర్, మానపురి మహేష్, కార్యవర్గ సభ్యులు వేముల శంకర్, కొప్పు సందీప్, కస్తూరి నరేష్, మంచాల జమున,మ్యాన శబరి, సాంబార్ కళావతి, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, ఆకుబత్తిని (గౌరి) శ్రీనివాస్, ఎలిగేటి నరసయ్య మోత్కూరి గంగాధర్,కస్తూరి సాయన్న,గుడి కందుల వెంకన్న,కోటగిరి శ్రవణ్ కుమార్,జిల్లా ప్రభాకర్, యాదగిరి మారుతీరావు, భక్తులు మాతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుప్త నిధుల కోసం వేటవిద్యుత్ షాక్ తో ఒకరు మృతి

**బీర్ పూర్, నవంబర్09, (ప్రజాజ్యోతి):** గుప్త నిధుల కోసం తవ్వకాలు జరుపుతుండగా విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన బీర్ పూర్ మండలం కండ్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. బీర్ పూర్ మండల కండ్లపల్లి గ్రామానికి చెందిన శ్రీరాముల నవత ఇంట్లో నిధుల కోసం నారవేణి మొగిలి మరికొందరితో కలిసి సుమారు 8 అడుగుల గుంత తవ్వారు. గుంత నుండి పైకి ఎక్కే క్రమంలో నారవేణి మొగిలి కి కరెంట్ షాక్ కొట్టగా వెంటనే అంబులెన్స్ లో జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో చనిపోయినాడు.తన భర్త మరాణానికి కారకులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మృతుని భార్య నరవేణి లావణ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు బీర్ పూర్ ఎస్సై రాజు తెలిపారు.సంఘటన స్థలాన్ని జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్, బీర్ పూర్ ఎస్ఐ రాజులు సందర్శించారు.




## ప్రతిష్టాపన మహోత్సవం కరపత్రికలు ఆవిష్కరణ

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్09:**
గణపురం మండల కేంద్రంలో పట్టాభి రామాలయంలో ఆదివారం ఆలయ ఈనెల 14 15 16 తేదీల్లో గణపతి నవగ్రహ శివలింగ నందీశ్వర అష్ట బలిపీఠాల ప్రతిష్టాపన ఉత్సవానికి సంబంధించిన కరపత్రికలను గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది ఆలయ కమిటీ మాట్లాడుతూ అంగరంగ వైభవంగా నిర్వహించబోవు ప్రతిష్టాపన మహోత్సవానికి ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది గణపురం గ్రామంలో ఎంతో వైభవోపేతంగా నిర్వహించబోనున్న ప్రతిష్టాపన మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రతిష్టాపన మహోత్సవాన్ని తిలకించగలరని తెలిపారు 16వ తారీకు ఆదివారం ప్రతిష్టాపన అనంతరం ఆలయం గోపురంపై ప్రతిష్టించిన సుదర్శన చక్రానికి శత కలశ కుంభాభిషేకం నిర్వహించబోతున్నట్లు తెలిపారు ఈ కుంభాభిషేకం 100 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుంది కాబట్టి రామాలయంలో ఈ సంవత్సరం ప్రతిష్టాపన సందర్భంగా వేదమంత్రాలతో ఈ కుంభాభిషేకం నిర్వహించబోతున్నాము కావున ఈ కుంభాభిషేకానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నర గలరని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు ఆలయ కమిటీ అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల దారికి అడ్డుపడుతున్న మహిళ

**రఘునాతపల్లి నవంబర్ 09( ప్రజాజ్యోతి):**
రైతులు బావుల దగ్గరికి వెళుతుఅండగా దారికి అడ్డుపడుతు రైతులను ఇబ్బందులు పెడుతున్న మహిళ పై చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం వివరాల్లోకి వెల్లితే రఘునాతపల్లి మండలంలోని కొమ్మల గ్రామానికి చెందిన గుండబోయిన లక్ష్మి ( బొంబాయి లచ్చుమ్మ) అనే మహిళా రైతుకు గుండవేని తాళ్లల్లో సుమారు ఏడెకరాల భూమి ఉంది. అదే ప్రదేశంలో 20 మంది రైతులకు సంబంధించిన వ్యవసాయ భూములు ఉన్నాయి. ఇట్టి భూములకు గత 50 సంవత్సరాల క్రితం నుండే బావు లకు వెళ్లేందుకు దారి ఉండేది. అదే దారి మీదుగా ట్రాక్టర్లు ఎడ్ల బండ్లతో వెళ్లి రైతులు వ్యవసాయ పనులు చేసుకుని జీవనం సాగించేది. గత కొన్ని నెలల క్రితం గుండవెల్లి లక్ష్మి కి వారి దాయదులకు భూముల విషయంలో గొడవలు జరగగా ఈ దారి నాది ఎవరు వెళ్లొద్దని రైతన్నలను ఇబ్బంది పెట్టేది. దీంతో రైతులు చేసేదేమీ లేక సమస్యను పరిష్కరించుకునేందుకు గ్రామములోని పెద్దలను ఆశ్రయించారు. దీంతో పెద్దమనుషులు రైతులను ఒక తాటికి చేర్చి బాటకు రైతుల నుండి రూ. 5 లక్షలు ఇవ్వడం జరిగింది. అప్పటినుండి రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా తమ బావుల వద్దకు వెళుతున్నారు. మళ్లీ ఏమైందో తెలియదు గానీ లక్ష్మి బావుల వద్దకు వెళుతున్న రైతులకు అడ్డుపడుతూ వారిపై దూషణలు చేస్తూ దారి లేదు అని ఇబ్బందులకు గురిచేసింది. ఇదే విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులకు రెవెన్యూ అధికారులకు గ్రామస్తులు చెప్పిన వినకుండా రైతులను పై దాడి చేసే ప్రయత్నం చేస్తుంది. విసుగెత్తిన రైతులు కోర్టును ఆశ్రయించగా కోర్టులో కేసు నడుస్తుంది.

# 12 కిలోమీటర్లు కాలినడకన వాసవిమాత ఆలయంకు వెళ్లి కోటివత్తులుతో పాటు కార్తీక మాస వన భోజనాలు

**- భక్తుల తో కిటకిటలాడిన102 పిల్లర్ల పెంబట్ల కొనపూర్ వాసవి మాత ఆలయం**

**- కోటి వత్తుల తో దీపారాధన**

**- జగిత్యాల నుండి పాదయాత్రగా వెళ్లి దీపారాధన చేసిన భక్తులు**

**జగిత్యాల టౌన్ ,నవంబర్09:**
జగిత్యాల పట్టణములోని ఆధ్యాత్మిక వైశ్య గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రాంభించారు. ఈ పాదయాత్రలో భాగంగా సుమారు 500 మందికి పైగా భక్తులు జగిత్యాల నుండి పెంబట్ల కొనపూర్ లో నిర్మించబడుతున్న ప్రపంచంలో తొలిసారిగా 102 పిల్లర్ల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు భక్తులు 10 కిలోమీటర్లు పాదయాత్ర గా వెళ్లి మొదటగా దుబ్బరాజేశ్వర స్వామి ఆలయంలో శివయ్యని దర్శించుకొని అక్కడే నిర్మితమౌతున్న102 పిల్లర్లతో నిర్మితమౌతున్న శ్రీ వాసవి మాత ఆలయానికి వెళ్లి అమ్మ వారిని దర్శించుకొని పాదయాత్ర ని ముగించుకున్నారు తదుపరి కార్తీక వత్తులు ముట్టించుకొని పిదప కార్తీక వనబోజనాలు సామూహికంగా సహపంక్తి గా నిర్వహించుకున్నారు ఈవన భోజన కార్యక్రమాన్ని సారంగపూర్ ఆర్య వైశ్య సంఘము వారు,కన్యకపరమేశ్వరి ఆలయా ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో సుమారు 500 మందికి పైగా వనబోజనాన్ని అందించారు.ఈ సందర్భంగా శ్రీ వాసవి మాత ఆలయ కమిటీ వారు మాట్లాడుతూకార్తీక మాసం లో ఉసిరి చెట్టు క్రింద దీపారాధన చేసి వనభోజనాలు ఎందుకు చేస్తరు వాటి విశిష్టతను వివరిస్తూ కార్తీకమాసం వచ్చిందంటే చాలు వనభోజనాల కోసం ఉసిరిచెట్టు ఎక్కడవుందా అని జనులు అన్వేషిస్తుంటారు. ఈ మాసంలో హిందు బందువులు అందరూ ఎంతో పవిత్రమైనదిగా పూజించే ఉసిరి చెట్టు కింద ఒక్క పూటైన భోజనం చేయాలన్నది హైందవ సంప్రదాయం.అందుబాటులో చెట్టు లేకపోతే దాని కొమ్మయినా వెంట తీసుకువెళ్ళి కార్తీకమాసం వచ్చిందంటే చాలు వనభోజనాల కోసం ఉసిరిచెట్టు ఎక్కడవుందా అని జనులు అన్వేషిస్తుంటారు.ఎందుకంటే కార్తీకమాసంలో శ్రీ మహావిష్ణువు, లక్ష్మీ దేవి ఇద్దరూ కొలువై ఉంటారన్నది విష్ణుపురాణ కథనం. ఉసిరిని భూమాతగాను కొలుస్తారు. దేవదానవ సంగ్రామంలో కొన్ని అమృత బిందువులు పొరపాటున భూమ్మీద పడటంతో పుట్టిందే ఉసిరి అన్నది ఓ



కథనం. ఇది సకల మానవాళిని రక్షిస్తుందనీ విశ్వసిస్తారు. వృద్ధాప్యాన్ని దరిచేరనివ్వని ఔషధ మొక్కలలో ఉసిరికి ఉసిరే సాటి అని చెపుతుంది చరకసంహిత. అందుకే ప్రతి వ్యక్తీ తన జీవితకాలంలో ఐదు ఉసిరి చెట్లు నాటాలని చెబుతుంటారు. సూత మహర్షి మునులందరితో కూడి నైమిశారణ్యంలో కార్తీక పౌర్ణమి నాడు ఉసిరి చెట్టు క్రింద వనభోజనాలను చేసినట్లు కార్తీక పురాణంలో వర్ణించబడినది. ఉసిరి చెట్టు అనేక ఔషధ గుణాలను కల్గిన వృక్షం మరియు దామోదరునికి (శ్రీహరికి) అత్యంత ప్రీతిపాత్రమైన వృక్షం. అందుకే వనభోజనాలకు ఉసిరి చెట్టు నీడ శ్రేష్టం. వనభోజనాల ప్రారంభానికి ముందు, ఉసిరి చెట్టు మొదట్లో విష్ణుమూర్తి పటాన్ని లేదా విగ్రహాన్ని ఉంచి, పూజించి ఆ తరువాత ఆనందంగా పెద్దలు, పిల్లలు, బంధువులు, మిత్రులతో కలసి వనభోజనాలను చేస్తారు. శ్రీకృష్ణ భగవానుడు తన సోదరుడు బలరాముడి తోను మరియు తోటి గోప బాలకులతో కలసి ఉసిరి మొదలైన మహా వృక్షాల నీడన యమునా నదీ తీరాన, బృందావనంలో అత్యంత ఆనందంగా వనభోజనాలను చేసాడని భాగవతం లో వివరించబడింది అని విశ్వాసం ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక వైశ్య కుటుంబ సభ్యులతో పాటు సారగపూర్ ఆర్య వైశ్య సంఘము సభ్యులు ,వాసవి మాత ఆలయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాటిపల్లి సురభి గోశాలలో ఘనంగా గోశాల వార్షికోత్సవం

**జగిత్యాల రూరల్, నవంబర్09,ప్రజాజ్యోతి:**
జగిత్యాల జిల్లా తాటిపల్లి సురభి గోశాలలో కార్తీకమాసం సందర్భంగా ఘనంగా గోశాల వార్షికోత్సవం మరియు గోదానం ను ఎంతో ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వవహించుకున్నారు ఈ కార్తీక మాసంను పవిత్రంగా భావించే గో పూజలు గోదానం,కార్తిక దీపోత్సవం కనుల పండగ నిర్వహించారు .గోపూజ కార్యక్రమంలో భాగంగా దంపతులు విశేషంగా పాల్గొని గోవులకు ప్రత్యేక పూజలు జరిపినారు. ఈబీకార్యక్రమాన్ని ఉద్దేశించి సురభి గోశాల అధ్యక్షులు డా. రాజారెడ్డి మాట్లాడుతూ ఆవు హిందూ సనాతన ధర్మంలో ఎంతో విశిష్టత కలిగి ఉందని, గోవు నుంచి వచ్చే మూత్రము పేడతో ప్రకృతి సేంద్రియ వ్యవసాయం చేసి ఎంతో ఉపయోగకరమైన పంటలను పండించవచ్చని, ఆవులు రక్షించి మన సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరి పైన



ఉందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గోశాల కమిటీ సభ్యులు,వివిధ గ్రామాల ప్రజలు వివిధ స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**కొడిమ్యాల,నవంబర్ 09,(ప్రజాజ్యోతి):**
మండలంలోని తిప్పాయపల్లి ఉన్నత పాఠశాలలో 2004-2005 ఏడాదిలో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులుఆదివారం ఆత్మీయసమ్మేళనంఅట్టహాసంగానిర్వహి%శీ%చుకున్నారు.చిన్నన ాటిజ్ఞాపకాలనునెమరువేసుకొనియోగక్షేమాలుతెలుసుకున్నారు.అనంతరంవిద్యాబుద్ధులునేర్పినగురువులనుసన్మానించారు.గురువులు శివరంజని,ప్రభావతి పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

